ఊహు.........హు.........

నీవు లేక వీణ పలుకలేనన్నది నీవు రాక రాధా నిలువలేనన్నది ఆ ఆఆ ఆఆఅ ఆఅ

॥ నీవు లేక ॥

1. జాజిపూలు నీకై రోజు రోజు పూచే చూచి చూచి పాపం సొమ్మసిల్లి పోయే

చందమామ నీకై తొంగి తొంగి చూచీ చందమామ నీకై తొంగి తొంగి చూచి

సరసన లేవని అలుకలు బోయే

॥ నీవు లేక ॥

2. కలలనైన నిన్ను కనుల చూతమన్న నిదుర రాని నాకు కలలు కూడా రావే

కదలలేని కాలం విరహగీతి రీతి కదలలేని కాలం విరహగీతి రీతి

పరువము వృధాగా బరువుగా సాగే

॥ నీవు లేక ॥

3. తలుపు లన్ని నీకై తెరచి ఉంచినాను తలపు లెన్నొ మదిలో దాచివేసినాను

తాపమింక నేను ఓపలేను స్వామి తాపమింక నేను ఓపలేను స్వామి

తరుణీ ని...కరుణను....ఏలగ రావా

॥ నీవు లేక ॥

www.telugulyrics.org



Contributed By: Surekha Sravan Kumar Mamidala